రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లావ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయజెండాలను ఎగురవేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను కొనియాడారు. వివిధ పాఠశాలల్లో చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు.


సంగారెడ్డి టౌన్: కలెక్టరేట్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ క్రాంతి


రామచంద్రాపురం: భారతినగర్ డివిజన్‌లో జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ సింధురెడ్డి


నారాయణఖేడ్: జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి


సదాశివపేట మున్సిపల్ కార్యాలయంలో...


ఝరాసంగం: ఎంపీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


పటాచెరు టౌన్: చిట్కుల్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు, విద్యార్థులు


జిన్నారం: ఎంపీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


హత్నూర: తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


కంది: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ విజయలక్ష్మి


జహీరాబాద్: క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకం ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు


పటాన్‌చెరు: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి


కల్హేర్: బోక్కస్‌గాం పీఏసీఎస్ వద్ద జెండా ఎగురవేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకట్‌రాములు


న్యాల్‌కల్: జాతీయ నాయకుల వేషధారణలో శ్రీవాణి విద్యాలయం చిన్నారులు


సంగారెడ్డి టౌన్: జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు

క్లుప్తంగా

సాబేర్ సేవలు అభినందనీయం


ఆటో సాబేర్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు

కోహీర్(జహీరాబాద్): రెండు దశాబ్దాలుగా ఆటో సాబేర్ మండల ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ అతియా జావేద్ అన్నారు. సాబేర్ సేవలను గుర్తిస్తూ గణతంత్ర వేడుకల్లో భాగంగా కోహీర్ మేజర్ గ్రామ పంచాయతీ శుక్రవారం ఆయనను ఘనంగా సన్మానించింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ కోహీర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో అనాథ శవాలను ఆస్పత్రికి తరలించడం మొదలు ఖననం చేసే వరకు సాబేర్ అందిస్తున్న సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యనిర్వాహణ అధికారి లక్ష్మణాచారి, వార్డుసభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో విద్యార్థుల ప్రతిభ


బహుమతులను ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్ నిర్మలాదేవి

కోహీర్(జహీరాబాద్): మండల పరిధిలోని దిగ్వాల్ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచారు. ముంబాయికి చెందిన రంగోత్సవ్ సెలబ్రేషన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో 28 మంది విద్యార్థులు పాల్గొని గోల్డ్, సిల్వర్ పతకాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిర్మలాదేవి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

సాంగోళి రాయన్నకు నివాళి


సాంగోళి రాయన్న చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

నారాయణఖేడ్: మండల పరిధిలోని రుద్రారంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్య్ర సమరయోధుడు సాంగోళి రాయన్న వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ గొల్లకాపరుల సహకార సంఘం చైర్మన్ దశరథ్ మాట్లాడుతూ కురుమలకు ఆయన ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. మాజీ చైర్మన్ భూంగొండ, కురుమ సంఘం నాయకులు మారుతి, అడవిగొండ, విష్ణు, ప్రవీణ్, సురేష్, జ్ఞానేశ్వర్, మాణిక్‌గొండ పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు పంపిణీ


బ్యాగులు పంపిణీ చేసిన దాతలు

నారాయణఖేడ్: ఖేడ్‌లోని బాలసదనం విద్యార్థినులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి సతీమణి అనుపమారెడ్డి, కూతురు స్పందనరెడ్డి నోట్‌బుక్స్, బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్‌లో చేరిక


కిరణ్‌కు పార్టీ కండువా వేస్తున్న నాయకులు

ఝరాసంగం(జహీరాబాద్): మండల పరిధిలోని సర్దాపూర్ గ్రామానికి చెందిన వార్డుసభ్యుడు మొహనోళ్ల కిరణ్ బీఆర్ఎస్‌లో నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు హనుమంత్‌రావు పాటిల్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవదాసు, వైస్ ఎంపీపీ మల్లన్నపటేల్, కోఆప్షన్ సభ్యుడు ఇక్బాల్‌జానీ, నాయకులు సంగన్న, లియాఖత్ అలీ, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నియోజకవర్గం అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: నియోజకవర్గం అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తహసీల్దార్, మండల ప్రజాపరిషత్, జీహెచ్ఎంసీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ, మైత్రి మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో జీవోలు జారీ అయిన రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఐటీఐ, మెట్రో రైలు పనులను త్వరగా ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మైత్రి మైదానంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్‌ఫాస్ట్‌లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఎంపీపీ సుష్మ, జెడ్పీటీసీ సుప్రజ, కార్పొరేటర్ కుమార్‌యాదవ్, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, తహసీల్దార్ భాస్కర్, మాజీ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.


మార్చ్‌ఫాస్ట్‌లో ప్రథమ బహుమతి సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నగదు, ట్రోఫీని ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రేషన్‌డీలర్ల సమస్యలను పరిష్కరిస్తాం

నియోజకవర్గ పరిధిలోని రేషన్‌డీలర్ల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మున్నూరు కాపు కల్యాణ మండపంలో రేషన్‌డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి హ్యాట్రిక్ విజయాన్ని సాధించడం మరింత బాధ్యతను పెంచిందన్నారు. కార్పొరేటర్ కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, రేషన్‌డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు, మున్నూరు కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పరిశ్రమల భాగస్వామ్యం అభినందనీయం

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామాల అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం అభినందనీయమని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఖాజీపల్లి పారిశ్రామికవాడలోని న్యూలాండ్ పరిశ్రమ సహకారంతో రూ.30లక్షతో నిర్మించనున్న ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, ఖాజీపల్లి సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ భార్గవ్, ఉపసర్పంచ్ ఆంజనేయులు, పరిశ్రమ ప్రతినిధులు డీవీరెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

పటాన్‌చెరు టౌన్: క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని శుక్రవారం మైత్రి గ్రౌండ్ లో జరుగుతున్న 34వ టోర్నమెంట్ ఫైనల్స్ మ్యాచ్‌కు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ కుమార్‌యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గెలుపొందిన ఎస్ఆర్ గ్రూప్‌తో పాటు రన్నర్‌గా నిలిచిన టీఎస్‌బీ జట్టుకు ట్రోఫీలతో పాటు నగదును అందజేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, కార్పొరేటర్ కుమార్‌యాదవ్, మాజీ కార్పొరేటర్లు శంకర్‌యాదవ్, సపనదేవ్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

న్యాల్‌కల్(జహీరాబాద్): క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఉజ్వల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ ఉజ్వల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గంగ్వార్‌లో క్రికెట్ టోర్నీని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉజ్వల్ ఫౌండేషన్ ద్వారా జహీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో క్రికెట్ టోర్నీని నిర్వహిస్తామన్నారు. ముందుగా న్యాల్‌కల్ మండలంలో ప్రారంభించినట్లు తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన విన్నర్‌కు రూ.50వేలు, రన్నర్‌కు రూ.30వేలు నగదుతో పాటు ట్రోఫీలు అందజేస్తామన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన వారికి నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, న్యాల్‌కల్, హద్నూర్ పీఏసీఎస్ చైర్మన్లు సిద్ధిలింగయ్యస్వామి, జగనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, రాములు పాల్గొన్నారు.

అల్గోల్‌లో క్రికెట్ టోర్నీ ప్రారంభం

జహీరాబాద్ టౌన్: మండలంలోని అల్గోల్ గ్రామంలో అల్గోల్ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్నిరంగాల్లో రాణించాలని సూచించారు. ఏపీఎల్ టోర్నీ విజేతలకు ట్రోఫీతో పాటు రూ.20వేలు, రన్నరప్‌కు రూ.10వేల నగదు ప్రైజ్‌మనీ అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, తాహెర్, అనిల్, ప్రభాకర్, వెంకట్‌రెడ్డి, మోహిజ్‌ఖాన్, శ్రీనివాస్‌రెడ్డి, రవి, ఆనంద్, అమిత్‌కుమార్ పాల్గొన్నారు.


క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణ


క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉజ్వల్‌రెడ్డి

క్యాలెండర్ ఆవిష్కరణ

ఝరాసంగం(జహీరాబాద్): మడివాళ రజక సంఘం 2024 సంవత్సర క్యాలెండర్‌ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావు పాటిల్ చేతుల మీదుగా ఝరాసంగంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా అధ్యక్షుడు ఉదయ్ శంకర్‌పాటిల్, రజక సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు సిద్దుపాటిల్, మహబూబ్ పాటిల్, అభిలాష్‌రెడ్డి, కృష్ణ, సురేష్, రజాక్, షియాఫ్ పాల్గొన్నారు.



రజక సంఘం క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఓమన్‌కుంట అభివృద్ధి పనులు ప్రారంభం

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామంలోని ఓమన్‌కుంట అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ ప్రశాంతి తెలిపారు. జిన్నారం మండల పరిధిలోని మంగంపేట గ్రామంలోని ఓమన్‌కుంటను అభివృద్ధి చేసేందుకు స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా కుంట అభివృద్ధి పనులను సర్పంచ్ ప్రశాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుంటను అభివృద్ధి చేసేందుకు స్వచ్ఛంద సంస్థ ముందుకురావడం సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్–బీదర్ రహదారిపై శుక్రవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. జహీరాబాద్ టౌన్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. బీదర్ రహదారిలో దర్గా వద్ద సుమారు 40 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని జహీరాబాద్ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పటాన్‌చెరు టౌన్: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన బీడీఎల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది సీఐ రవీందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సాకు చెందిన అరబిందా నాయక్(25) 20 రోజుల క్రితం బతుకుదెరువు కోసం పటాన్‌చెరు మండల పరిధిలోని పోచారం గ్రామానికి వచ్చి స్థానికంగా ప్లంబర్ వర్క్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 22న రాత్రి బైక్‌పై పోచారం నుంచి పాటీ గ్రామ వైపు వెళ్తుండగా స్పీడ్ బ్రేకర్ల వద్ద అదుపుతప్పి పడిపోయాడు. దీంతో తీవ్ర గాయాలైన అరబిందాను చికిత్స నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. శుక్రవారం మృతుడి భార్య సుస్మిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం పట్టివేత

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్‌లోని బెల్టు దుకాణంపై శుక్రవారం రాత్రి కొల్లూర్ పోలీసులు దాడి చేసి 5 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్‌షాపు నిర్వాహకులు చారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

మునిపల్లి(అందోల్): మండల పరిధిలోని కంకోల్ జిల్లా పరిషత్ పాఠశాల, (ఊర్దు మీడియం) విద్యార్థులకు 35వ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఎల్‌అండ్‌టీ సంస్థ యాజమాన్యం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ వాహనదారులు రాంగ్‌రూట్‌లో వెళ్లొద్దన్నారు. బస్సులో ఫుట్‌బోర్డుపై ప్రయాణించవద్దని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎల్‌అండ్‌టీ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.


ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఎల్‌అండ్‌టీ సంస్థ సిబ్బంది

ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా దుర్గయ్య

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లి గ్రామ ముదిరాజ్ సంఘ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తెనుగు దుర్గయ్య, ఉపాధ్యక్షుడిగా చక్రాల మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా వని శంకరయ్య, కోశాధికారిగా బుసనెల్లి శంకరయ్య, కార్యదర్శిగా బుసనెల్లి మల్లేశం, సభ్యులుగా మొరబోయిన మహేష్, బుసనెల్లి అంజనేయులు, చింతకుంట రాజుతో పాటు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ పెద్దలు చక్రాల వెంకయ్య, మొరబోయిన కృష్ణ, మహిపాల్, సంగమేశ్వర్, గోవర్ధన్, ఈశ్వర్, పోచయ్య పాల్గొన్నారు.

పన్యాల మాజీ సర్పంచ్ మృతి

హత్నూర(సంగారెడ్డి): మండల పరిధిలోని పన్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ యాసీన్‌అలీ గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక నాయకుడిగా మండల స్థాయిలో పేరొందిన యాసీన్ అలీ కొంతకాలంగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించగా గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు అధికసంఖ్యలో హాజరై యాసీన్‌అలీకి నివాళ్లు అర్పించారు.


యాసీన్ అలీ(ఫైల్)